# 2nd Foreign Office Consultations between India and Dominican Republic

July 02, 2022

## భారత్ మరియు డొమినికన్ రిపబ్లిక్ మధ్య 2వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

జులై 02, 2022

1. భారత్ మరియు డొమినికన్ రిపబ్లిక్ మధ్య రెండో విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు 2022 జులై 01న శాంటో డొమింగోలో జరిగాయి. భారతీయ పక్షానికి సెక్రటరీ (తూర్పు) శ్రీ సౌరభ్ కుమార్ నేతృత్వం వహించారు అలాగే డొమినికన్ రిపబ్లిక్ పక్షానికి విదేశీ వ్యవహారాల డిప్యూటీ మంత్రి అంబాసిడర్ జోస్ జులియో గోమెజ్ సారథ్యం వహించారు.

2. రాజకీయ, వాణిజ్యం మరియు పెట్టుబడులు, అంతరిక్షంతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీలో సామర్థ్య నిర్మాణం ఇంకా సహకారం, సైబర్ భద్రత మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఉన్నత విద్య మరియు సాంస్కృతిక సంబంధాలతో సహా మొత్తం ద్వైపాక్షిక సంబంధాలన్నింటినీ ఈ సంప్రదింపుల్లో సమీక్షించారు. ఐక్యరాజ్యసమితి (యూఎన్)లో సహకారం, అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) అలాగే విపత్తు నిరోధక మౌలికసదుపాయాలకు సంబంధించిన కూటమి (సీడీఆర్ఐ)తో సహా బహుళపక్ష మరియు ప్రాంతీయ అంశాల గురించి కూడా చర్చించారు.

3. విదేశాంగ మంత్రి రాబర్టో  అల్వారెజ్‌ను సెక్రటరీ (తూర్పు) కలుసుకుని, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై అభిప్రాయాలను పంచుకున్నారు.

4. చర్చల సందర్భంగా, 2022 జనవరి 1న శాంటో డొమింగోలో భారతీయ రెసిడెంట్ మిషన్‌ను ఏర్పాటు చేసినందుకు గాను భారత్‌ను ఆతిథ్య దేశం కొనియాడింది. వాణిజ్యం 100 శాతానికి పైగా వృద్ధితో 1 బిలియన్ డాలర్ల మార్కును తాకనున్న నేపథ్యంలో, వాణిజ్యంతో సహా ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించుకోవడానికి గల అవకాశాలను ఇరు పక్షాలు గుర్తించాయి. డొమినికన్ రిపబ్లిక్‌కు నాలుగో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా భారత్ నిలుస్తోంది.

5. ఈ సంప్రదింపులు స్నేహపూర్వక మరియు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. తదుపరి విడత సంప్రదింపులను పరస్పరం అనుకూలమైన తేదీలో న్యూఢిల్లీలో నిర్వహించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**శాంటో డొమింగో**

**జూలై 01, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.